మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

గురువారం THURSDAY 9.1.2025 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14 Pages: 14 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 195 ‖ వెల (Price) రూ.6.50 | దశమి

గురువారం, సూర్యోదయం: 6-48, సూర్యాస్తమయం: 5-58. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం హేమంత రుతువు పుష్య మాసం శుక్ల పక్షం తిథి: దశమి పగలు 12-23 వరకు. నక్షత్రం: భరణి పగలు 3-07 వరకు. వర్జ్యం: రాత్రి 2-26 నుంచి తెల్లవారుజామున 3-56 వరకు. రాహుకాలం: పగలు 1-46 నుంచి పగలు 3-10 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 10-32 నుంచి ఉదయం 11-16 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 2-58 నుంచి పగలు 3-43 వరకు. అమృతకాలం: ఉదయం 10-35 నుంచి పగలు 12-05 వరకు.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD


www.ntnews.com /ntdailyonline


## తాజ్‌మహల్ నిర్మాణానికి రాళ్లెత్తిన తెలంగాణ

**నిర్మాణంలో దేవరకొండ, మహబూబ్‌నగర్ రాళ్లు**

**కాలిఫోర్నియా నిపుణుల ఆధ్యయనంలో వెల్లడి**

› 12





## అమెరికాలో కార్చిచ్చు బీభత్సం › 7

**లాస్‌ఏంజెల్స్‌లో వేలాది సంపన్నుల నివాసాలు బుగ్గి**

**30 వేల మంది తరలింపు**



తెలంగాణ భవన్‌లో బుధవారం జరిగిన బీఆర్‌ఎస్ నూతన సంవత్సరం డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు హరీశ్‌రావు, పొన్నాల లక్ష్మయ్య, మండలిలో విపక్షనేత మధుసూదనాచారి, ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి, పార్టీ నాయకులు శంకర్‌నాయక్, బాలమల్లు

# రాష్ట్రంలో త్రీడీ పాలన

## డిసెప్షన్.. డిస్ట్రాక్షన్.. డిస్ట్రక్షన్.. ఏడాదిగా ఇదే!

**హామీలపై మాట తప్పిన కాంగ్రెస్‌ను నిలదీద్దాం**

**ప్రభుత్వ మోసంపై ఏడాదంతా కొట్లాడుదాం**

**ఒక్కో కార్యకర్త ఒక్కో కేసీఆర్‌లా పోరాడాలి**

**అక్రమ కేసులకు ఎవ్వరూ భయపడొద్దు**

**బీఆర్‌ఎస్ పార్టీ 60 లక్షల మంది కుటుంబం**

**గ్రామం నుంచి రాష్ట్రస్థాయి వరకు కమిటీలు**

**పార్టీ కార్యకర్తలకు శిక్షణ తరగతుల నిర్వహణ**

**బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెల్లడి**

**కోతలు, లేకపోతే ఎగవేతలు, కాదంటే కేసులు**

**ఏడాది పాలనలో ప్రజలకు సీఎం చేసిందేం లేదు**

**మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ఫైర్**

**తెలంగాణభవన్‌లో ఘనంగా పార్టీ డైరీ ఆవిష్కరణ**

హైదరాబాద్, జనవరి 8 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో త్రీడీ పాలన (డిసెప్షన్, డిస్ట్రాక్షన్, డిస్ట్రక్షన్.. మోసం, విధ్వంసం, విస్మరణ) కొనసాగుతున్నదని.. రైతులకు, ప్రజలకు ఇచ్చిన హామీల అమలు, ప్రభుత్వ మోసంపై కొట్లాడుదామని బీఆర్‌ఎస్ శ్రేణులకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. ఈ ఏడాది మొత్తాన్ని పోరాట నామ సంవత్సరంగా భావిస్తూ ప్రభుత్వంపై పోరాడుదామని చెప్పారు. ఒక్కో కార్యకర్త ఒక్కో కేసీఆర్‌లా మారి 420 హామీల అమలుకు ప్రభుత్వంపై పోరాడాలని దిశానిర్దేశం చేశారు. 60 లక్షల మంది సభ్యులున్న అతిపెద్ద కుటుంబం బీఆర్‌ఎస్ పార్టీదని, గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు కొత్త కమిటీలు వేసుకుందామని చెప్పారు. పార్టీ కార్యకర్తలకు శిక్షణ తరగతులు కూడా నిర్వహిస్తామని వెల్లడించారు. తెలంగాణభవన్‌లో బుధవారం మాజీ మంత్రి హరీశ్‌రావు, శాసనమండలిలో బీఆర్‌ఎస్ పక్ష నేత మధుసూదనాచారి, పొన్నాల, మాజీ మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, నాయకులతో కలిసి 'బీఆర్‌ఎస్-2025 డైరీ'ని కేటీఆర్ ఆవిష్కరించారు. ఈ › 2వ పేజీలో

### న్యాయవాదిని వెంటతీసుకెళ్లొచ్చు › 2

**కేటీఆర్‌పై ఫార్ములా-ఈ కేసులో ఏసీబీ అధికారులకు హైకోర్టు ఆదేశం**

**విచారణ తీరుపై అనుమానాలుంటే మళ్లీ కోర్టుకు రావచ్చన్న న్యాయమూర్తి**

### ముగిసిన అర్వింద్‌కుమార్, బీఎల్ఎన్ రెడ్డి విచారణ › 2

## పచ్చని తెలంగాణలో ఆర్థిక సంక్షోభమా?

**ప్రజా ప్రభుత్వాలకు ఫ్యూడల్ మనస్తత్వం సరికాదు**

**హడావుడిగా తీసుకున్న నిర్ణయం నేరమవుతుందా?**

**కక్షపూరిత రాజకీయాలతో ప్రజలకు మేలు జరగదు**

**మహనీయుల విగ్రహాలు కాదు.. కావాల్సింది ఆదర్శాలు**

**లోక్‌సత్తా నేత జయప్రకాశ్‌నారాయణ కీలక వ్యాఖ్యలు**

హైదరాబాద్, జనవరి 8 (నమస్తే తెలంగాణ): 'తెలంగాణ అద్భుతమైన, అదృష్టమైన రాష్ట్రం. హైదరాబాద్ లాంటి ఆర్థిక పరిపుష్టి ఉన్న గొప్పనగరం తెలంగాణకు ఉన్నది. ఇటువంటి అవకాశాలున్నచోట ఆర్థిక సంక్షోభమా?' అని లోక్‌సత్తా నేత, మాజీ ఎమ్మెల్యే జయప్రకాశ్ నారాయణ ఆందోళన వ్యక్తంచేశారు. ఆర్థిక పరిపుష్టికి అవసరమైన అన్ని వనరులున్నచోట అస్తవ్యస్థ విధానాలా? అని ప్రశ్నించారు. సంక్షేమాన్ని, అభివృద్ధిని సమతూకంగా పాటించాల్సిందిపోయి కక్షలు, కార్పణ్యాలకు చోటు ఇవ్వకూడదని అభిప్రాయపడ్డారు.



అభివృద్ధిని, సంక్షేమాన్ని సమతూకంలో పాటించి ప్రజల జీవితాలను బాగుచేయాలని సూచించారు. పచ్చని తెలంగాణ.. ఆర్థికంగా బలమైన రాష్ట్రం.. బలాన్ని మరింత పెంచేవిధంగా ప్రభుత్వ నిర్ణయాలు ఉండాలని పేర్కొన్నారు. ఫార్ములా ఈ-రేస్‌పై ఆయన పరోక్షంగా స్పందిస్తూ తొందరపాటు నిర్ణయం నేరం ఎలా అవుతుందని ప్రశ్నించారు. లంచం తీసుకున్నారని, తప్పుడు నిర్ణయాలు తీసుకున్నారని మాట్లాడటం సరికాదని చెప్పారు. కక్షపూరిత, ద్వేషపూరిత వైఖరి సరైంది కాదని హితవు చెప్పారు. దురదృష్టవశాత్తు అధికారులకూ భక్తి ఎక్కువ అయిపోయిందని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు, వాటి పర్యవసానాలపై ఆయన ఒక మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు ఆసక్తికరమైన విషయాలు చెప్పారు.

**తెలంగాణలో కులపిచ్చి లేదు**

'తెలంగాణ ఒక అదృష్టమైన రాష్ట్రం. తెలంగాణలో ఆంధ్రప్రదేశ్‌లో లాగా కులపిచ్చి లేదు. బోలాతనం, మనసున్న మనుషులు, సహకరించే మనుషులున్న రాష్ట్రం తెలంగాణ' అని జయప్రకాశ్ నారాయణ › 3వ పేజీలో



తిరుపతిలో బుధవారం వైకుంఠద్వార దర్శనం టోకెన్ల జారీ కేంద్రాల వద్ద జరిగిన తొక్కిసలాట దృశ్యాలు

## తిరుపతిలో తొక్కిసలాట

# ఆరుగురు దుర్మరణం

వైకుంఠ ద్వార దర్శనం టోకెన్ల జారీ సమయంలో దుర్ఘటన

మూడు కేంద్రాల వద్ద తోపులాట.. 40మందికి పైగా గాయాలు

క్యూలైన్ గేట్ తెరవడంతో ఒక్కసారిగా దూసుకొచ్చిన భక్తులు

హైదరాబాద్, డిసెంబర్ 8 (నమస్తే తెలంగాణ): వైకుంఠ ద్వార దర్శనం టోకెన్ల జారీ నేపథ్యంలో తిరుపతిలో తొక్కిసలాట జరగడంతో ఆరుగురు భక్తులు మృతి చెందారు. వీరిలో ఐదుగురు మహిళలు, ఒక పురుషుడు ఉన్నారు. మరో 40 మందికి పైగా క్షతగాత్రులయ్యారు. వీరిలో 34 మందికి రుయా, స్విమ్స్ దవాఖానల్లో చికిత్స అందిస్తున్నారు. వైకుంఠద్వార దర్శనం టోకెన్లను గురువారం ఉదయం 5 గంటల నుంచి తిరుపతిలోని తొమ్మిది కేంద్రాల్లో › 10వ పేజీలో

# సబ్ రిజిస్ట్రార్‌పై వేటు

154 ప్లాట్ల రిజిస్ట్రేషన్లలో నిబంధనల ఉల్లంఘన





## అగరువనం సెగ

బినామీల పేరుతో కాంగ్రెస్ నేత భూదందా

'నమస్తే తెలంగాణ' కథనంతో బహిర్గతం

విచారణకు ఆదేశించిన ఉన్నతాధికారులు

అక్రమాలు నిగ్గు తేలడంతో చర్యలు మొదలు

బాధితులతో రాజీకి సదరునేత ప్రయత్నం

ప్రజాప్రతినిధి అక్రమాలపై ఇంటెలిజెన్స్ ఆరా

యాదాద్రి భువనగిరి యాదగిరిగుట్ట, జనవరి 8 (నమస్తే తెలంగాణ): యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట సబ్ రిజిస్ట్రార్ గోపినాయక్‌పై వేటు పడింది. అక్రమ రిజిస్ట్రేషన్లకు పాల్పడ్డట్టు నిగ్గు తేలడంతో అతడిని సస్పెండ్ చేస్తున్నట్టు జిల్లా సబ్ రిజిస్ట్రార్ హరికోట్ల రవి వెల్లడించారు. బుధవారం నమస్తే తెలంగాణ పత్రిక 'అగరువనం ఆరగింత' పేరుతో కథనం ప్రచురించింది. కాంగ్రెస్ ప్రజాప్రతినిధి కనుసన్నల్లో యాదగిరిగుట్టలో జరుగుతున్న భూదందాను వెలుగులోకి తీసుకొచ్చింది. కథనంపై స్పందించిన › 3వ పేజీలో



తమ భూమికి పరిహారం ఇచ్చిన తర్వాతే చిన్నకాళేశ్వరం కెనాల్ పనులను కొనసాగించాలని స్థానిక రైతులు చేస్తున్న ఆందోళన రెండోరోజూ కొనసాగింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండల పరిధిలోని ఎల్కేశ్వరం గ్రామంలో కమల అనే మహిళా రైతు కాల్వలో దిగి పొక్లెయిన్‌కు అడ్డుపడ్డారు. ఆత్మహత్యకు ప్రయత్నించిందని ఆరోపిస్తూ పోలీసులు ఆమెను దౌర్జన్యంగా దవాఖానకు తరలించారు.

## మహిళా రైతుపై పోలీసుల ప్రతాపం

పరిహారం అడిగినందుకు దౌర్జన్యం

ఆత్మహత్యకు ప్రయత్నించిందని చెప్పి దవాఖానకు తరలించిన పోలీసులు

నేను పురుగుల మందు తాగలేదు పోలీసులే ఇష్టంవచ్చినట్టు కొట్టి తీస్కపోయిండ్రు: బాధితురాలు కమల › 12

'చిన్న కాళేశ్వరం'పై మహదేవ్‌పూర్‌లో రెండోరోజూ కొనసాగిన ఆందోళన

ఎల్కేశ్వరంలో పోలీసుల మోహరింపు

బలగాలతో కాలువ పనుల కొనసాగింపు

# గేమ్ ఛేంజ్!

**బెనిఫిట్ షోలపై రేవంత్ సర్కార్ యూటర్న్**

ఇటీవల బెనిఫిట్ షోలు, అదనపు షోలు, టిక్కెట్ ధరలు పెంచనని చెప్పిన సీఎం

నెల రోజుల్లోపే మాటమార్చిన ప్రభుత్వం

దిల్‌రాజు సినిమాకు ప్రత్యేక అనుమతి టిక్కెట్ రేట్లూ పెంచుకునే వెసులుబాటు

హైదరాబాద్, జనవరి 8 (నమస్తే తెలంగాణ): సీఎం రేవంత్‌రెడ్డి మరో యూటర్న్ తీసుకున్నారు. పుష్ప-2 సినిమా రిలీజ్ సమయంలో తొక్కిసలాట జరిగిన అనంతరం 'ఇకపై తెలంగాణలో బెనిఫిట్ షోలు ఉండవు. అదనపు షోలు ఉండవు. టిక్కెట్ ధరలు పెంచబోం' అంటూ సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించిన విషయం విదితమే. అసెంబ్లీలో గంభీరంగా ప్రకటించి నెల రోజులు కూడా గడవకముందే ప్రభుత్వం యూటర్న్ తీసుకున్నది. రామ్‌చరణ్ హీరోగా, దిల్‌రాజు నిర్మించిన 'గేమ్ ఛేంజర్' సినిమా బెనిఫిట్ షోలకు, అదనపు షోలకు, టిక్కెట్ ధరల పెంపునకు అనుమతులు ఇచ్చింది. ఈ మేరకు బుధవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. 10వ తేదీన › 11వ పేజీలో

### మే దాకా కొత్త నోటిఫికేషన్లు లేనట్టే!


**ప్రభుత్వం నుంచి టీజీపీఎస్సీకి చేరని ఇండెంట్లు**

**ఖాళీల వివరాలివ్వాలని లేఖ రాయనున్న కమిషన్** › 12

### బిల్లులు చెల్లించాకే ఎన్నికలు జరపాలి

**ఎన్నికల కమిషనర్‌కు సర్పంచుల జేఏసీ లేఖ** › 12

### గ్రూప్-3 ప్రాథమిక 'కీ' విడుదల › 12



## ప్రత్యామ్నాయం ఉందా?!

# హైదరాబాద్‌కు జలగండం



**సుంకిశాల వైఫల్యం**

భయపెడుతున్న ఏఎమ్మార్పీ సిస్టర్న్ లీకేజీలు

శాశ్వత మరమ్మతులు చేయాలంటున్న నీటిపారుదల శాఖ

ప్రత్యామ్నాయం చూసుకోవాలని జలమండలికి సూచన

ప్రభుత్వానికి లేఖ రాసిన నీటిపారుదల శాఖ ఈఎన్‌సీ

సుంకిశాల పూర్తయితే సాఫీగా నగరానికి కృష్ణాజలాలు

మేఘా కంపెనీ తప్పిదంతో నాలుగు నెలలైనా పునరుద్ధరణకు నోచుకోని సుంకిశాల పనులు

(గుండాల కృష్ణ)




హైదరాబాద్ సిటీబ్యూరో ప్రధాన ప్రతినిధి, జనవరి 8 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్ మహానగర తాగునీటి సరఫరాకు ప్రాణాధారమైన కృష్ణాజలాల తరలింపునకు ముప్పు పొంచి ఉన్నదా? నాగార్జునసాగర్‌లో పుష్కలంగా నీటిమట్టం ఉన్నప్పటికీ సాంకేతిక సమస్యలతో ఇబ్బందులు ఎదురవుతాయనే ఆందోళన అధికార యంత్రాంగంలో మొదలైందా? నీటిపారుదల శాఖ ఇంజినీర్-ఇన్-చీఫ్ ఇటీవల ప్రభుత్వానికి రాసిన లేఖను పరిశీలిస్తే ఇవి నిజమేననిపిస్తుంది. ఇప్పటికిప్పుడు తాగునీటి సరఫరాకు ఇబ్బంది లేనప్పటికీ, ఎలిమినేటి మాధవరెడ్డి ప్రాజెక్టు (ఏఎమ్మార్పీ) సిస్టర్న్ (చిన్న రిజర్వాయర్) వద్ద ఏర్పడిన లీకేజీలతోపాటు ప్రాజెక్టులోని లింక్ కెనాల్‌పై పలుచోట్ల దెబ్బతిన్నందున వెంటనే అప్రమత్తం కావాల్సిన సమయం ఆసన్నమైందని లేఖలో హెచ్చరించారు. శాశ్వత మరమ్మతులు చేపట్టకపోతే ఊహించని సంఘటనతో పెను ప్రమాదం జరుగుతుందనే సంకేతాలు › 10వ పేజీలో

### తెలంగాణలో 2,500 ఇస్తున్నం!

**నెలకు 90 లక్షల మంది మహిళల ఖాతాల్లో జమ చేస్తున్నం**

**జాతీయ మీడియాతో కాంగ్రెస్ నేత సుప్రియా పచ్చి అబద్ధాలు** › 7



# కింగ్‌ఫిషర్ బీర్లు బంద్!

**హీన్‌కెన్ బీర్లు సహా సప్లయ్ నిలిపివేత**

**రూ.1,000 కోట్లకు పైగా బకాయిలు**

**సరఫరా నిలిపేశామన్న యునైటెడ్ బ్రూవరీ**

హైదరాబాద్, జనవరి 8 (నమస్తే తెలంగాణ): తెలంగాణ రాష్ట్రంలో కింగ్‌ఫిషర్, హీన్‌కెన్ బీర్ల అమ్మకాలను నిలిపివేయనున్నట్టు యునైటెడ్ బ్రూవరీ ప్రైవేట్ లిమిటెడ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ మేరకు మీడియాకు ఓ లేఖను విడుదల చేసింది. 'తెలంగాణలో నిర్వహణ నష్టాలు భారీగా కొనసాగుతున్నందున రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్‌కి మా బీర్ల సరఫరాలను వెంటనే నిలిపివేయాలని నిర్ణయించుకున్నాం. మా ఉత్పత్తులకు అందించే బేస్ ధరల్లో ఎలాంటి పెరుగుదల లేదు. దీని ఫలితంగా మాకు నష్టాలు భారీగా పెరిగిపోయాయి. ఇప్పటివరకూ ప్రతి బీర్‌ను నష్టానికే అమ్ముకున్నాం. టీజీబీసీఎల్ నుంచి రావాల్సిన బకాయిలు భారీగా పెండింగ్‌లో ఉన్నాయి. ఇవన్నీ కలిసి మా బీర్ల సరఫరాను మరింత › 3వ పేజీలో



కారెం సంతోష్ | నక్కపెల్లి శంకర్ | కన్నె శ్రీధర్ (ఫైల్)

# ముగ్గురు రైతుల ఆత్మహత్య

**బ్యాంకు అధికారుల వేధింపులకు ఆసిఫాబాద్ జిల్లాలో యువరైతు బలి**

**రుణభారంతో జనగామ, మానుకోట జిల్లాల్లో ఇద్దరు అన్నదాతల బలవన్మరణం** › 12

### రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వకపోతే

# ఆత్మహత్య చేసుకుంట

**వీడియోలో రిటైర్డ్ ఏఆర్ ఎస్సై సాధిక్ హెచ్చరిక**

**8 నెలలుగా డబ్బుల కోసం ఎదురుచూపు** › 10

**సీఎంకు చేరే వరకు వైరల్ చేయాలని వేడుకోలు**